# 25

## సంఘము :

# దాని పని

### సంఘమునకు యివ్వబడిన దానములు

1. **క్రీస్తు సంఘమునకు ప్రసాదించిన అయిదు రకములైన దానములను పేర్కొనుము (ఎఫెసీ. 4:8-11).**
   - ఎ. అపొస్తలులు - క్రీస్తుకు సాక్షులును, సత్యాన్ని బయలుపరచువారునైయుంటారు.
   - బి. ప్రవక్తలు - బయలుపరచి ఉపదేశిస్తారు.
   - సి. సువార్తికులు - సువార్తను ప్రకటించేవారు.
   - డి. కాపరులు - మందను కాయుచు, మేపుచు, కాపాడువారు.
   - ఇ. ఉపదేశకులు - అన్ని వయస్సులవారికి ఉపదేశిస్తారు.
2. **ఈ మనుష్యులను అద్భుత శక్తులు ఎంత కాలం వెంటాడాయి (ఎఫెసీ. 4:13)?**
3. **ఈ దానములు సంఘానికి ఎందుకు యివ్వబడ్డాయి (ఎఫెసీ. 4:12-14)?**
   - ఎ. నేడు సంఘంలో అపొస్తలులు ఏ భావంతో ఉన్నారు?
     తీర్పరులుగా, వారి సాక్ష్యము క్రొత్త నిబంధనను బయలుపరచింది. అదియే సంఘానికి మార్గదర్శియై (నడిపించునదై) ఉంది.
   - బి. సంఘానికి యివ్వబడిన ఈ దానములు నేడు ఎలా ఉపయోగించబడతాయి (2 తిమోతి 2:2, 15)?

### పరిశుద్ధులకు క్షేమాభివృద్ధి కలిగించడానికి

1. **"క్షేమాభివృద్ధి" అంటే అర్థమేమి? కట్టుటకు, బలపరచుటకు.**
2. **క్షేమాభివృద్ధికి సంబంధించి ఒక గుంపు మనుష్యులను పేర్కొనుము (1 పేతురు 5:1, 2).**
   - ఎ. అది ఎలా జరిగించబడుతుంది (1 థెస్స. 5:14, 15)?
   - బి. క్రొత్తగా మారినవారిని బలపరచేదెలా (అపొ. 14:22, 23; 15:41)?
   - సి. మొదటి సంఘం ఎలా అభివృద్ధి చెందింది (అపొ. 2:42)?
     - (1) యెరూషలేము సంఘంలో గొప్పగా హెచ్చరించేదెవరు (అపొ. 4:36)?
     - (2) అతడు ఎక్కడికి పంపబడ్డాడు? దాని ఫలితమేమి (అపొ. 11:22-24)?

## అవసరతలో ఉన్నవారికి సహాయం చేయడానికి

1. పేదలను మొదటి శతాబ్దపు సంఘం ఎలా ఆదుకుంది (అపొ. 2:45; 4:32-35)?
2. యూదయలోని పేదలను అంతియొకయ సంఘము ఎలా ఆదుకుంది (అపొ. 11:29, 30)?
3. అవసరతలో ఉన్న విధవరాండ్ర కొరకు దొర్కా ఏమి చేసింది (అపొ. 9:36-39)?
4. అన్యజనులకు అపొస్తలుడుగా, పౌలు ఏమి చేశాడు (గలతీ. 2:8, 10)?
5. ఎఫెసీయులు ఎందుకు పని చేయవలసియుంది (ఎఫెసీ. 4:28)?
6. పవిత్రమైన భక్తి ఏది (యాకోబు 1:27)?

## సువార్తను చాటుటకు - ఇవాన్‌జెలైజేషన్

1. సంఘమనగానేమి (1 తిమోతి 3:15)?
2. మత్తయిచే తెలుపబడిన గ్రేట్ కమీషన్ (ఘనత్వంగల ఉత్తరువు) నిమ్ము (మత్తయి 28:18-20). ఇప్పుడు మార్కు, లూకాలు దాఖలు చేసిన దానిని తెలుపుము (మార్కు 15:16; లూకా 24:46-49).
3. ఈ సువార్త పరిచర్య యొక్క క్రమమేమైయుంది (అపొ. 1:8)?
4. పంపించవలసిన పని ఎవరిది (అపొ. 13:1-3)?
5. రోమా 10:14, 15 కంఠస్థం చేయుము.
6. సువార్త ప్రకాశానికి కేంద్రంగా నిలిచిన స్థానిక సంఘమేది (అపొ. 14:26, 27)?
7. ఆదేశం క్రింద థెస్సలొనీకయుల సంఘం ఎలా పని చేసింది (1 థెస్స. 1:6-9)?
8. సువార్త ప్రయాణికులకు (మిషినెరీలకు) ఫిలిప్పీయులు ఎలా సహాయం చేశారు (ఫిలిప్పీ. 4:14-16)?
9. ఫిలిప్పీ సంఘం కొరకు పౌలు దేవునికి ఎందుకు కృతజ్ఞతలు తెలిపాడు (ఫిలిప్పీ. 1:3-5)?
10. సువార్త వ్యాపకానికి కేంద్రం కాకుండ ఏ సంఘమైనా ఆదర్శంగా ఉండగలదా?

## వ్యక్తిగతమైన సువార్త సేవ

1. హింస క్రింద నిలిచిన ఆది సంఘము ఎలా పని చేసింది (అపొ. 8:1, 4)?
2. అంద్రెయ క్రీస్తు వద్దకు ఎవరిని తెచ్చాడు (యోహాను 1:40-42)?
3. ఫిలిప్పు ఎవరిని క్రీస్తు వద్దకు నడిపించాడు (యోహాను 1:45-49)?
4. సువార్తికుడైన ఫిలిప్పు సువార్తను ఎలా వ్యాపింపజేశాడు (అపొ. 8:5, 12, 13)?
5. తమ సువార్త ప్రకటనలో ఎక్కువ భాగం అపొస్తలులు ఎలా చేశారు (అపొ. 5:42; 20:20)?
6. నశించినవారిని రక్షణలోనికి నడపడంలో ఒకడు ఏ మేరకు వెళ్లాలి (1 కొరింథీ. 9:20-23)?

7. బంధకాలలో ఉన్నప్పుడు, పౌలు కావలివారిని ఎలా సంధించాడు (ఫిలిప్పీ. 1:12, 13)?
8. చెరసాలలో ఉండగా పౌలు ఎవరిని రక్షణలోనికి నడిపించాడు (ఫిలేమోను 10)?
9. క్రైస్తవులు లోకానికి ఏమైయున్నారు (మత్తయి 5:13, 14)?